అపరిశుభ్రంగా ఖాళీ స్థలాలు!

- చెత్తాచెదారం, మురుగుతో నిండిన ప్లాట్లు
- వెదజల్లుతున్న దుర్వాసన
- ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న మురుగు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని పలు కాలనీలోని ఖాళీ స్థలాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. భూములకు డిమాండ్లు ఎక్కువగా ఉండటంతో పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు స్థలాలను కొనుగోలు చేసుకోవడంతో పాటు తమ హద్దులను ఏర్పాటు చేసుకొని వదిలిపెట్టారు. దీంతో ఆ ఖాళీ స్థలాల్లో ఒక వైపు మురుగునీరు నిల్వ ఉంటుండగా మరో వైపు చెట్లు, పొదలుగా మారుతున్నాయి. అదే విధంగా ఈ ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం, డ్రైయినేజీ నీరు నిల్వ ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుంది. దోమలు, పందుల బెడద అధికంగా ఉంది.

మున్సిపాలిటీలో ఇలా..

మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులుండగా వీటి పరిధిలో సుమారు రెండు వేలకు పైగా ఖాళీ స్థలాలల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో వ్యర్థాలు కుళ్లిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తుంది. ఖాళీ ప్లాట్లల్లో ముళ్ల పొదళ్లు, చెట్లు, పిచ్చి మొక్కలు పెరుగుతుండటంతో విషకీటకాలు, పాములు, తేళ్లు తిరుగుతున్నాయి. ఆపరిశుభ్రత లేకుండా స్థలాలు శుభ్రం చేయించాలని పలు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

కొరవడిన పర్యవేక్షణ

ఖాళీ స్థలాల యాజమానులు తమ ప్లాట్లల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను చేపట్టాలి. సంబంధిత స్థలాల యాజమానులకు మున్సిపల్ అధికారులు అడపదడపా నోటీసులను జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అదే విధంగా కొంత మంది వివరాలు కూడా తెలియకపోవడంతో నోటీసులను కూడా ఇవ్వడం లేదు. ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఖాళీ స్థలం పన్నులు(వీఎల్‌టీ) చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలో ఎన్ని ఖాళీ స్థలాలు ఉన్నాయో ఇప్పటికే అధికారుల వద్ద వివరాలు ఉన్నాయి.

నోటీసులు జారీ చేస్తాం

మున్సిపాలిటీలోని కాలనీల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఖాళీ స్థలాలను గుర్తించి పలువురికి నోటీసులను కూడా జారీ చేశాం. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను చేపడుతున్నాం. ఖాళీ స్థలం ఉన్న యాజమానులకు నోటీసులను జారీ చేసిన వారి వద్ద నుంచి పన్నులను వసూలు చేస్తాం.

– మహ్మద్ యూసుఫ్,
మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

సమస్యలపై రాజీలేని పోరాటం పీఆర్‌టీయూదే

- మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలను నిర్వహించే ఏకైక ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ టీఎస్ మాత్రమేనని మాజీ శాసనమండలి సభ్యులు బట్టాపురం మోహన్‌రెడ్డి, జిల్లా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఫణికుమార్ అన్నారు. శనివారం స్థానిక అభ్యాస్ టెక్నో స్కూల్‌లో నిర్వహించిన డివిజన్ స్థాయి పీఆర్‌టీయూ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు కోసం అనేక జీఓలు, మహిళా ఉపాధ్యాయులు చైల్డ్ కేర్, మెటర్నిటి సెలవులు ఇలా అనేక సమస్యల పరిష్కరించడంలో ముందుందన్నారు. ప్రస్తుతం పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న శ్రీపాల్‌రెడ్డి నాయకత్వంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు వంటి వాటిలో కీలక భూమిక పోషించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులందరు శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. పీఆర్‌టీయూ అర్బన్ శాఖ అధ్యక్షులు మునగాల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పీఆర్‌టీయూ మాజీ జిల్లా అధ్యక్షులు భిక్షం గౌడ్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, నాయకులు నర్సింహ్మానాయక్, గోపి, కాశయ్య, యాదగిరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, రమేష్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, సైదిరెడ్డి, కిశోర్, రంగారెడ్డి, శ్రీనివాస్, నిరంజన్‌రెడ్డిలతో పాటు వివిధ మండలాల పీఆర్‌టీయూ నేతలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జాతీయ సమావేశాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ముక్తి మోర్చా నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బీహార్‌లోని బోధగయాలో ఈనెల 18, 19వ తేదీల్లో నిర్వహించే బాంసేఫ్, రాష్ట్రీయ మూలవాసి సంఘ్ 41వ, భారత్ ముక్తి మోర్చా 14వ జాతీయ సమావేశాల ప్రచార పోస్టర్‌ను శనివారం బహుజన ముక్తి మోర్చా పార్టీ పట్టణ కార్యాలయంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి సిరిశాల శ్రీనయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్యలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బంటు కవిత, ఆదిమూల వాసి గిరిజన మహిళా పోరాట కార్యకర్త బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏబీవీపీ నాయకులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏబీవీపీ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని సూచించారు. ఆయన వెంట ఏబీవీపీ నాయకులు శివ, చరణ్, అభి, వెంకటేష్, సాయి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్యనాయక్ మృతి బాధాకరం

చింతపల్లి : మండలం ప్రశాంతపురి తండా గ్రామానికి చెందిన కేతావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం అని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిలియా నాయక్ అన్నారు. శనివారం ప్రశాంతపురి తండా లో బిచ్యనాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కేతావత్ జగన్ నాయక్, తదితరులు ఉన్నారు.

14 లీటర్ల గుడుంబా, 40 కేజీల పటిక స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ

కొండమల్లేపల్లి : దేవరకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్యతండా, మేఘ్యతండా, కొండమల్లేపల్లిలో నిర్వహించిన దాడుల్లో 14లీటర్ల గుడుంబా, 252 కేజీ బెల్లం, 40 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడులలో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమంగా నాటు సారా తయారు చేసినా, విక్రయించినా చట్టరీత్య చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎ.నరసింహా, సాగర్, కృష్ణ, వేణుగోపాల్, రాము పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూత



వాటర్ ఫిల్టర్ బహూకరిస్తున్న ఎఫ్‌పీటీ సభ్యులు

పెదఅడిశర్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూతనివ్వాలని ఎఫ్‌పీటీ ఇండియా లిమిటెడ్ మేనేజర్లు దేవకి రవికుమార్, సుంకర రఘురాంలు అన్నారు. శనివారం గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎఫ్‌పీటి ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వాటర్ ఫిల్టర్, కూలర్, క్రీడా సామగ్రి, స్టేషనరీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సముద్రాల శ్రీనివాసులు,ఉపాధ్యాయులు వై. శ్రీనివాసులు, సీహెచ్ వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా

- ఎమ్మెల్యే బాలునాయక్



జెండా ఊపి బస్సులు ప్రారంభిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నల్లగొండకు వెళ్లే వాహనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ్మ, వెంకటయ్యగౌడ్, సిరాజ్ ఖాన్, ఖైసర్‌ఖాన్, సంజీవరెడ్డి, హరికృష్ణ, రాంసింగ్, నేనావత్ నారాయణనాయక్, రవినాయక్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చింతపల్లి: నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సీఎం హోదాలో మొదటిసారి నల్లగొండ జిల్లాకు వస్తున్న తరుణంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర సంఖ్యలు బస్సుల ద్వారా తరలించారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



త్రిపురారం : పూజల్లో పాల్గొన్న భక్తులు

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని పలు గ్రామాల్లో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను భక్తులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్రిపురారంలోని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిడమనూరు మండలంలోని వేంపాడు స్టేజి వద్ద పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో పీఏసీఎస్ చైర్మన్ ఆంజయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని సుబ్రమణ్యస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం ఆలయ ప్రధాన అర్చకులు వెలూటూరి రాంమోహన్‌శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు మహాఅన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగించారు.

విద్యార్థులకు గణిత ప్రతిభా పాటవ పోటీలు



విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : తెలంగాణ గణిత ఫోరం కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో గణిత ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. ఆంగ్ల మాధ్యమ విభాగంలో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బి.స్పందన ప్రథమ స్థానంలో, ఎం.రామకృష్ణ ద్వితీయ స్థానంలో నిలువగా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన స్నేహ తృతీయ స్థానంలో నిలిచింది. అలాగే తెలుగు మీడియం విభాగంలో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రేమ్‌కుమార్ ప్రథమ, జాల శ్రీలత ద్వితీయ పి.సతీష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఇన్‌చార్జ్ హెచ్ఎం జాన్‌నాయక్ జాన్‌నాయక్ బహుమతులను ప్రదానం చేశారు.

44ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థినులు



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థినులు

నాగార్జునసాగర్ : నాలుగున్నర దశాబ్దాల క్రితం పదోతరగతి పూర్తి చేసుకోని విడిపోయిన ఆనాటి విద్యార్థులు శనివారం సాగర్‌లో కలుసుకోని మధురానుభూతులను పంచుకున్నారు. నందికొండ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ 1979-1980 పదో తరగతి పూర్వ విద్యార్థులు విద్యార్థులు నాగార్జునసాగర్‌లోని విజయవిహార్‌లో కలుసుకున్నారు. గంటల తరబడి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అహ్లాదకరమైన వాతా వరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం తాము చదువుకున్న సెయింట్ జోసెఫ్ పాఠశాలకు వెళ్లారు. 45ఏళ్ల అనంతరం తాము పుట్టి పెరిగి, చదువుకున్న సాగర్‌కురావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. సాగర్‌లో కలుసుకున్న వారిలో భారతి, పద్మజ, నాగమణి, సుబ్బలక్ష్మీ, లీల, విజయలక్ష్మీ, సుశీల, సునీత, జానకి, మహిత, గీత ఉన్నారు.

ఆడపిల్లల భద్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు శనివారం గడ్డిపల్లిలో గల అరబిందో పాఠశాలలో విద్యార్థులకు ఆడపిల్లల భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు అనిత, అన్మిష, వర్షితరెడ్డి, అశ్విని, దీక్షిత, దివ్య, లావణ్య, నేహ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సొంతిళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు, పెన్షన్లు మంజూరు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. వికలాంగులు సదరం సర్టిఫికెట్లు తెచ్చుకుని పెన్షన్ కోసం పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. ఇళ్లు లేని వారు ఆశతో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, మాదూరి నర్సింహాచారి, నూకల లక్ష్మి, వెంకటయ్య, భిక్షం, వెంకటేశ్వర్లు, గోపి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



దేవరకొండ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడ టౌన్ : దీక్షలకు మద్దతు ప్రకటిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహించిన రిలే నిరాహారదీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఉద్యోగులకు 12నెలల జీతాలు అందించడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, జానిబాబు, ఇలియాస్‌పటేల్, వద్య బాలు, గోవర్ధన్, నజీర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి (పెద్దఅడిశర్లపల్లి) : సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పీఏపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్సీ భవన్ ఎదుట ఉద్యోగులు రిలే దీక్షలు చేపట్టారు. ఈనెల 10వ తేదీ నుంచి సమ్మె చేస్తున్నట్లు ఈ మేరకు నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జహంగీర్, గోవిందు, నరేష్, ప్రేమ్‌కుమార్, సీఆర్‌పిలు కె.రవీందర్, జి.లింగయ్య, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం దీక్ష చేపట్టిన సంసమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బందికి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

మిర్యాలగూడ టౌన్ : సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని పర్మినెంటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఎమ్మార్సీ భవనం వద్ద చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ ఒప్పంద ఉద్యోగుల చేపట్టిన రిలే దీక్షలకు పీఆర్‌టీయూ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒప్పంద ఉద్యోగులు సంఘం నాయకులు కిరణ్‌కుమార్, హరీక, ప్రసాద్, నాగేందర్, మనోహర్, సుధా, పీఆర్‌టీయూ నాయకులు కలమ్మ, హబిబా, లక్ష్మి, సురేందర్, ఆంజనేయలు, అలీ, రత్నాకుమారి తదితరులున్నారు.

చింతపల్లి : ప్రభుత్వం సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల విద్యావనరుల కార్యాలయం ముందు ఉద్యోగులు చేపట్టిన రిలే దీక్ష శనివారం నాటికి రెండో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో సీసీఓ షఫీ యుద్దీన్, యంఐఎస్ నరేష్, సిఆర్పిలు సైదులు, లక్ష్మీ, పిటిఐలు లలిత, రుద్రమదేవి, ఐఆర్పిలు వరదాచార్యులు, నరసింహా, మెసెంజర్ మహేష్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలి

డిండి : దేవరకొండ నియోజకవర్గంలోని డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మాణం చేస్తున్న రిజర్వాయర్లు, ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కందుకూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, కౌన్సిల్ సభ్యుడు బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మైనొద్దిన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రోజులో 12 కాన్పులు



కాన్పుల వార్డులో బాలింతలు

దేవరకొండ: దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక్క రోజులో (24 గంటలు) వైద్యులు 12 ప్రసవాలు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ మంగ్తా నాయక్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి శనివారం ఉదయం 9 గంటల వరకు ఆస్పత్రిలో ఏడు సాధారణ, ఐదు ఆపరేషన్ల ద్వారా కాన్పులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాన్పులు చేసిన వారిలో వైద్యులు కన్యాకుమారి, అనస్థీషియా రవిప్రకాష్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



వేములపల్లి : మాడుగులపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



చందంపేట : పోలీస్ స్టేషన్‌లో..



కొండమల్లేపల్లి : అరెస్టయిన బీజేపీ నాయకులు

చందంపేట : నల్లగొండ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శనివారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులను చందంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జర్పుల లోక్యనాయక్, సునిత బాలవర్ధిరాజు, గోవర్ధన్, శివ, దామెర శ్రీను, గోపాల్, బలరాం, రాంకోటి, మోత్యనాయక్, దాక్య పాల్గొన్నారు.

వేములపల్లి (మాడుగులపల్లి): సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా మాడుగులపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి మాట్లాడారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు సుధాకర్, అప్జల్, మాజీ ఎంపీపీ సలహాదారుడు పోకల రాజు పాల్గొన్నారు.

త్రిపురారం : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని బీఆర్ఎస్, బీజేపీ మండల నాయకులను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులు తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. నాయకులు పోలీస్ స్టేషన్‌లోనే నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల..

కొండమల్లేపల్లి : నల్లగొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం పోలీసులు పలువురు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్‌కుమార్ మాట్లాడుతూ అరెస్టులు అప్రజాస్వామికమని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో పందుల చందు, నవీన్, రాహుల్, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయించడం సిగ్గుచేటని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోనీ రాములు అన్నారు. నల్గొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులను శనివారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ఏస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నల్ల సైదులు, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీశైలం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్, నాళ్ల శివకుమార్, రాము, భిక్షం తదితరులు ఉన్నారు.

ఎంసీపీఐ నేతల..

మిర్యాలగూడ టౌన్ : సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ జిల్లాకు వస్తున్నందున ముందస్తుగా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీలను అరెస్ట్ చేసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి



నాగార్జునకొండలోని బోధి వృక్షం కింద విద్యార్థులు



బుద్ధవనంలోని అష్ట బుద్ధుల వద్ద విద్యార్థులు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లో శనివారం పర్యాటకుల సందడి నెలకొంది. అంతేకాకుండా హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, వరంగల్, సూర్యాపేట జిల్లాల నుంచి విద్యార్థులు విజ్ఞానయాత్రలో భాగంగా నాగార్జునసాగర్‌ను సందర్శించారు. వీరంతా లాంచీలో నాగార్జునకొండకు వెళ్లారు. అక్కడి మ్యూజియంలోని శిల్పాలు, పనిముట్లు, కొండపై గల చైత్యాలు, సమాధులను తిలకించారు. అనంతరం బుద్ధవనంలోని జాతక కథల పార్కు, స్థూపపార్కు, తపోవనం తదితర ప్రాంతాలను సందర్శించారు. మహాస్థూపం అంతర్భాగంలో గల ధ్యానమందిరంలో ధ్యానం చేయడంతో పాటు అష్ట బుద్ధుల వద్ద విద్యార్థులు ఫొటోలు దిగారు.



లాంచీ దిగివస్తున్న పర్యాటకులు, విద్యార్థులు